క్లుప్తంగా

18న వాడాడ చిన్నమ్మ తల్లి ఉత్సవం


చిన్నమ్మ తల్లి

గార: ఈ నెల 18న వాడాడ గ్రామదేవత చిన్నమ్మ తల్లి జాతర మహోత్సవం జరగనుంది. 10న దేవర, 17న సనప, 18న అనుపు పండగ చేసేందుకు నిర్ణయించారు. ప్రతి మూడేళ్లకొకసారి జరిగే ఈ జాతరకు ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నామని సర్పంచ్ సుంకాన సురేష్ తెలిపారు.

పశువులకు టీకాలు


వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

జి.సిగడాం: ఉచిత పశువైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సంతవురిటి సర్పంచ్ బుడారి లక్ష్మణరావు కోరారు. శనివారం స్థానిక పశువైద్య కేంద్రం వద్ద వైద్య శిబిరం ప్రారంభించారు. పశువైద్య అధికారి మాధవి కల్పన 192 పశువులకు టీకాలు వేశారు.

పిల్లల చదువుపై దృష్టి పెట్టండి


సమావేశంలో మాట్లాడుతున్న సూర్యం

జి.సిగడాం: పదో తరగతి పరీక్షలకు హాజరుకానున్న విద్యార్థులపై తల్లిదండ్రులు సైతం దృష్టి పెట్టాలని ఏబీసీడబ్ల్యూఓ డి.వి.సూర్యం కోరారు. శనివారం జి.సిగడాం బీసీ వసతి గృహంలో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తమ ఫలితాల సాధనకు అందరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో జి.సిగడాం, సంతవురిటి హాస్టల్ వార్డెన్లు లోలుగు నూకరాజు, గుంటుకు ప్రభాకరరావు, ఉపాధ్యాయులు కుప్పిలి రవికుమార్ పట్నాయక్, తారకేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పరీక్ష కిట్లు వితరణ


కిట్లు అందజేస్తున్న శ్రీనివాసరావు

ఎచ్చెర్ల క్యాంపస్: ఎచ్చెర్ల డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాల, కళాశాలలో శనివారం ఎస్ఎస్ఆర్ ట్రస్ట్ అధ్యక్షుడు సూర శ్రీనివాసరావు 10వ తగతి విద్యార్థులకు అట్ట, పెన్నులు, పెన్సిళ్ల తదితర సామగ్రితో కూడిన కిట్లు అందజేశారు.ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయాలని సూచించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాజమ్మ యాత్రకు బందోబస్తు


పోలీసులకు సూచనలిస్తున్న ఎస్ఐ జనార్దన

గార: మండలంలోని చిన్న వత్సవలస రాజరాజేశ్వరి చివరి వారం జాతరకు 70 మందితో బందోబస్తు నిర్వహిస్తున్నామని ఎస్ఐ ఆర్.జనార్దన తెలిపారు. శనివారం వత్సవలస జాతరలో విధులకు హాజరైన సిబ్బందికి సూచనలు చేశారు. శ్రీకాకుళం నుంచి వచ్చే వాహనాలు సతివాడ వద్ద నుంచి చిన్న వత్సవలసకు చేరుకోవాలని, తిరుగుముఖంలో శ్రీకూర్మం మీదుగా శ్రీకాకుళం వెళ్లేలా చూడాలన్నారు.

ప్రజావారధికి 400 అర్జీలు


అర్జీలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే ఎన్ఈఆర్

రణస్థలం: మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ప్రజావారధి కార్యక్రమం నిర్వహించారు. ఎచ్చెర్ల నియోజకవర్గంలో వివిధ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ 400 మంది ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావుకు అర్జీలు అందజేశారు. కార్యక్రమంలో అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

క్యాన్సర్‌ను తొలిదశలోనే గుర్తించాలి

శ్రీకాకుళం: మహిళలు క్యాన్సర్‌ను తొలిదశలోనే గుర్తిస్తే నివారణ సులభమౌవుతుందని రిమ్స్ వైద్య కళాశాలలోని ప్రసూతి, క్యాన్సర్ విభాగం వైద్యులు చెప్పారు. మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం క్యాన్సర్‌పై అవగాహన కల్పిస్తూ నగరంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యులు పార్వతి, రవీంద్ర, సౌజన్య, చంద్రకళ, శశికళ, గౌతమి, అనూష, రేష్మ, ప్రశాంతి, సంతోషి పాల్గొన్నారు.

అంబరాన్నంటిన.. అతివల సంబరాలు


శ్రీకాకుళం క్రైమ్ : డేఅండ్ నైట్ కూడలిలో పోలీసుల మానవహారం

శ్రీకాకుళం, ఎచ్చెర్ల నియోజకవర్గాల వ్యాప్తంగా శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ సంబరాలు అంబరాన్నంటాయి. కార్యాలయాలు, విద్యాసంస్థల్లో మహిళా అధికారులు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు సిబ్బందిని ఘనంగా సత్కరించారు. జ్ఞాపికలను అందజేశారు. మహిళల గొప్పతనాన్ని, త్యాగాలను వక్తలు ప్రశంసించారు. అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. – సాక్షి నెట్‌వర్క్


ఎచ్చెర్ల క్యాంపస్: ఆకట్టుకున్న కోలాటం ప్రదర్శన


శ్రీకాకుళం న్యూకాలనీ: శ్రీకాకుళం మహిళా డిగ్రీ కళాశాలలో..


శ్రీకాకుళం న్యూకాలనీ: శ్రీకాకుళం మహిళా కళాశాలలో వేడుకలు


శ్రీకాకుళం న్యూకాలనీ:పీఎన్ కాలనీలోని న్యూసెంట్రల్ స్కూల్లో..


శ్రీకాకుళం కల్చరల్: రెడ్‌క్రాస్ రక్తనిధి కేంద్రం మేనేజర్ బేగంకు సత్కారం


శ్రీకాకుళం కల్చరల్: బెహరా మనోవికాస కేంద్రంలో మహిళలకు సత్కారాలు


శ్రీకాకుళం న్యూకాలనీ: హయాతీనగరం ఎంజేపీ బీసీఆర్‌డబ్ల్యూ బాలికల పాఠశాలలో టీచర్లకు సత్కారం


జి.సిగడాం: ఐకేపీ కార్యాలయంలో మహిళా అధ్యక్షులు, సీఎఫ్‌లకు సన్మానం


శ్రీకాకుళం కల్చరల్: రెడ్‌క్రాస్ వలంటీర్ శ్రీదేవికి సత్కారం


శ్రీకాకుళం కల్చరల్: సప్తగిరి కోలాటం మహిళల సందడి


శ్రీకాకుళం కల్చరల్: జోయ్‌కిడ్స్ ప్లేస్కూల్ చిన్నారుల వేషధారణ


శ్రీకాకుళం న్యూకాలనీ: శ్రీకాకుళం నెక్స్‌జెన్ కంప్యూటర్ శిక్షణా సంస్థలో..


ఎచ్చెర్ల: లావేరు మండలం వెంకటాపురంలో ఉపాధ్యాయినులకు సత్కారం


ఎచ్చెర్ల: లావేరు ఎంఎంఎస్ కేంద్రంలో మహిళా సిబ్బందికి సన్మానం


గార : బలరాంపురం పంచాయతీలో మహిళలకు సన్మానం


ఎచ్చెర్ల: లావేరులో మహిళా సదస్సులో మాట్లాడుతున్న శ్రామిక, మహిళా జిల్లా కో-ఆర్డినేటర్ అల్లు మహాలక్ష్మి


ఎచ్చెర్ల క్యాంపస్: అంబేద్కర్ వర్సిటీలో మాట్లాడుతున్న వీసీ రజని


శ్రీకాకుళం: తూర్పుకాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..


శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): సీఐటీయూ ఆధ్వర్యంలో...


శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆధ్వర్యంలో..


శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): స్వీప్ వ్యవస్థాపకులు కొమ్ము రమణమూర్తి ఆధ్వర్యంలో మహిళలకు సత్కారం


శ్రీకాకుళం అర్బన్: ఎన్‌జీవో హోంలో మహిళా దినోత్సవంలో మాట్లాడుతున్న వక్తలు


శ్రీకాకుళం కల్చరల్: ఆర్ట్ ఆఫ్‌లివింగ్ కేంద్రంలో..


శ్రీకాకుళం కల్చరల్: కీస్టోన్ చర్చిలో వృద్ధులకు సత్కారం


శ్రీకాకుళం కల్చరల్:అనురాగ నిలయంలో వైద్యులకు సత్కారం


ర్యాలీ నిర్వహిస్తున్న రిమ్స్ వైద్యులు, వైద్య విద్యార్థులు


శ్రీకాకుళం అర్బన్: లయన్స్ సెంట్రల్ కార్యాలయంలో మహిళలకు సత్కారం

మండుటెండలో మహిళల పాట్లు

- వీఓఏలపై ఏపీఎం కక్ష సాధింపు
- రెండు గంటలు బయట నిలబెట్టిన అధికారి
- మహిళా దినోత్సవం నాడు మహిళా ఉద్యోగులకు తప్పని ఇబ్బందులు

శ్రీకాకుళం పాతబస్టాండ్: డీఆర్‌డీఏ వెలుగు పరిధిలో క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న చిరు ఉద్యోగులపై అధికారుల వేధింపులకు కొనసాగుతున్నాయి. మహిళా దినోత్సవం నాడు కూడా సాటి మహిళలను ఇబ్బందులకు గురి చేయడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. వివరాల్లోకి వెళ్తే.. శనివారం శ్రీకాకుళం 80 అడుగుల రోడ్డులోని ఓ ఫంక్షన్ హాల్‌లో మహిళా దినోత్సవ సమావేశం నిర్వహించారు. ఐసీడీఎస్ డీఆర్‌డీఏ వెలుగు పరిధిలో పని చేస్తున్న ఉద్యోగులు, మహిళా సంఘాల సభ్యులు హాజరయ్యారు. అయితే ఈ సమావేశానికి ప్రతి గ్రామం నుంచి కనీసం పది మందిని వీఓఏలు తీసుకురావాలని లక్ష్యం ఇచ్చారు. కొన్నిచోట్ల ఉపాధి పనులు, ఇతర పనులు ఉన్నందువల్ల కొన్ని గ్రామాల నుంచి మహిళలు ఎక్కువ సంఖ్యలో తీసుకురాలేకపోయారు. దీంతో ఆగ్రహం చెందిన శ్రీకాకుళం ఏపీఎం ఆమె పరిధిలో పనిచేస్తున్న కొంత మంది సీసీలు, వీఓఏలపై కక్ష సాధింపులకు దిగారు. ఎండలో సుమారు రెండు గంటల కాలం నిలబెట్టారు. వీరిలో ఎక్కువ మంది 50 ఏళ్ల వయస్సు కలిగి, బీపీ షుగర్ వంటి సమస్యలు ఉన్నవారే.

తాగేందుకు నీరు కరువు..

సమావేశ మందిరంలో మొదటి వరుసలో ఉన్న పది మందికి మాత్రమే తాగునీరు ఇచ్చారు. మిగిలిన వారికి తాగునీరు కూడా అందని పరిస్థితి. సమావేశాలకి జన సేకరణలో గొప్పలు ఆర్భాటాలు కోసమే అధికారులు తాపత్రయపడ్డారు తప్ప మహిళల ఆరోగ్య పరిస్థితులను అర్థం చేసుకోలేదు. కనీసం వసతులు కూడా కల్పించకపోవడం, తాగునీటి సౌకర్యం కల్పించకపోవడంతో మహిళలు అధికారుల తీరుపై మండిపడుతున్నారు. సమావేశం ఒంటిగంట వరకు సాగడంతో మండుటెండలో దాహంతో తిరుగుముఖం పట్టారు.

మాదకద్రవ్యాలతో జీవితం నాశనం

ఎచ్చెర్ల క్యాంపస్: విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి అన్నారు. శనివారం శ్రీకాకుళం రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం (ట్రిపుల్ ఐటీ) క్యాంపస్‌లో సంకల్పంలో భాగంగా డ్రగ్స్ వద్దు బ్రో కార్యక్రమం నిర్వహించారు. డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులు ప్రదర్శించిన స్కిట్లు, నృత్యాలు ఆలోచింపజేశారు. కార్యక్రమంలో డైరెక్టర్ కొక్కిరాల వెంకట గోపాల ధనబాలాజీ, పరిపాలన అధికారి మునిరామకృష్ణ, డీఎస్పీ వివేకానంద తదితరులు పాల్గొన్నారు.


డ్రగ్స్‌కు వ్యతిరేకంగా స్కిట్ ప్రదర్శిస్తున్న విద్యార్థులు

కల్యాణం.. కమనీయం



దవళపేట పంచాయతీ విజయరాంపురంలోని వేంకటేశ్వర ఆలయంలో శనివారం స్వామివారి కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మధ్యాహ్నం అన్నసమారాధన ఏర్పాటు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. – జి.సిగడాం

రేపు పంచాయతీ కార్యదర్శులకు కౌన్సెలింగ్

అరసవల్లి: జిల్లాలో గ్రేడ్-5 నుంచి గ్రేడ్-4 పంచాయతీ కార్యదర్శులుగా పదోన్నతి పొందిన 72 మంది కార్యదర్శులకు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం మధ్యాహ్నం 3 గంటల నుంచి కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా పంచాయతీ అధికారి కె.భారతీ సౌజన్య ఒక ప్రకటనలో తెలిపారు. కౌన్సెలింగ్‌లో పదోన్నతులు పొందిన కార్యదర్శులకు కొత్త స్థానాలు కేటాయించనున్నట్లు ప్రకటించారు.

ఉల్లాసంగా.. ఉత్సాహంగా..



ఎచ్చెర్ల క్యాంపస్: చిలకపాలెంలోని శ్రీ శివానీ గ్రూఫ్ ఆఫ్ కళాశాలల వార్షికోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల నృత్యాలు అలరించాయి. ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ దానేటి శ్రీధర్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకుసాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కళాశాల ప్రతినిధులు ఎస్.శ్రీనివాసరావు, సాయినాథ్‌రెడ్డి, దుర్గాశ్రీనివాస్, దుర్గాప్రసాద్‌రావు, డి.వెంకటరావు, మరీష, ప్రిన్సిపాళ్లు శ్రీనివాసరావు, రాజ్‌కిరణ్, సునీల్‌కుమార్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌లో 2212 కేసులు రాజీ

శ్రీకాకుళం పాతబస్టాండ్: జిల్లాలో అన్ని కోర్టుల్లో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో 2212 కేసులు రాజీ అయ్యాయని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూరి జునైద్ అహ్మద్ మౌలానా తెలిపారు. వీటిలో సివిల్ కేసులు 127కి గాను రూ.5,39,38,448, క్రిమినల్ కేసులు 2074కిగాను రూ.1,49,84,348, ప్రీ లిటిగేషన్ కేసులు 11కిగాను రూ. 21,27,300లతో రాజీ జరిగినట్లు వివరించారు.


కక్షిదారులకు చెక్ అందజేస్తున్న న్యాయమూర్తులు

మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ


వైద్య శిబిరాన్ని పర్యవేక్షిస్తున్న ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి

శ్రీకాకుళం క్రైమ్: మహిళల భద్రతకే మొదటి ప్రాధాన్యమిస్తామని, మహిళలంతా సంపూర్ణ ఆరోగ్యంగా ఉన్నప్పుడూ ప్రగతి సాధించగలమని ఎస్పీ కె.వి. మహేశ్వరరెడ్డి పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళాదినోత్సవం పురస్కరించుకుని శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో మహిళా పోలీసులకు జెమ్స్ ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ కె.వి. రమణ, డీఎస్పీలు సిహెచ్‌వివేకానంద, శేషాద్రినాయుడు, సీఐలు పైడపునాయుడు, ఈశ్వరరావు, సత్యనారాయణ, నాగరాజు, ఎస్ఐలు హరికృష్ణ, జనార్దన్, రాము, సందీప్, ప్రవళ్లిక, లక్ష్మి, జెమ్స్ సిబ్బంది పాల్గొన్నారు.

నవోదయం పోస్టర్ ఆవిష్కరణ

శ్రీకాకుళం పాతబస్టాండ్: నాటుసారా తయారీ, విక్రయాలను సంపూర్ణంగా నిషేధించే కార్యక్రమంలో భాగంగా ఉద్దేశించిన నవోదయం 2.0 పోస్టర్‌ను శనివారం కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఇప్పటివరకు జిల్లాలో 110 గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎక్సైజ్ అధికారి తిరుపతినాయుడు తదితరులు పాల్గొన్నారు.

10 నుంచి ఎన్టీఆర్ వైద్యసేవ ఉద్యోగుల విధుల బహిష్కరణ

రణస్థలం: డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ పథకంలో పని చేస్తున్న ఉద్యోగుల ప్రధాన సమస్యలు పరిష్కారం కోరుతూ ఈ నెల 10, 17, 24వ తేదీల్లో మూడు సోమవారాలు విధులు బహిష్కరిస్తున్నామని ఏపీ వైద్య సేవ ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా అధ్యక్షుడు మీసాల త్రినాథరావు తెలిపారు. రణస్థలంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్టీఆర్ వైద్య సేవ పథకాన్ని బీమా పరిధిలోనికి తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తున్నారని, ఆప్కాస్ రద్దు దిశగా అడుగులు వేస్తోందని, ఇందుకు నిరసనగా విధులు బహిష్కరిస్తున్న చెప్పారు.

గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తు గడువు పెంపు

శ్రీకాకుళం పాతబస్టాండ్: ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ గురుకులాల్లో 2025–26 విద్యా సంవత్సరానికి గాను 5వ తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం (ఇంగ్లీష్ మాధ్యమం)లో ప్రవేశానికి దరఖాస్తుల గడువును ఈనెల 13 వరకు పెంచినట్లు జిల్లా సమన్వయ అధికారి ఎన్.బాలాజీ ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలకు 9000314209, 8331005217 నంబర్లను సంప్రదించాలని కోరారు.